RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 225 పేజీలు - 08 శనివారం 11 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక





- 2029లో సాధారణ ఎన్నికలు
- ఫామ్ హౌస్‌లో పాపాల భైరవుడు బందీ
- అసెంబ్లీ స్థానాలు 182, పార్లమెంట్ స్థానాలు 26కు పెంపు
- 117 అసెంబ్లీ, 20 పార్లమెంట్ స్థానాల్లో గెలుస్తాం
- బ్యాండుమేళం బ్యాచ్‌లా బీఆర్ఎస్ సర్వేలు
- మేడిగడ్డ కుంగితే ఖమ్మంలో 44 గ్రామాలు మునిగాయి
- రాజకీయాల కోసం కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలంటున్నారు
- ఖమ్మం రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మళ్లీ మేమే..

**తొలి అక్షరం/ఖమ్మం,జూలై 10:** "వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో జరగవు. 2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26 కు పెరుగుతాయి. 119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి. 36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా...182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తుంది" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భద్రాచలం రాములవారి మీద ఆన...ఈ మాట కోసం కాంగ్రెస్ కార్యకర్తలు రోజుకు 18 గంటలు పని చేస్తారు అని చెప్పారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగిన 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంక టరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, రామసాయం రఘు రాంరెడ్డి, బలరాంనాయక్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు ఈ సభలో పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి సీఎం రేవంత్‌రెడ్డి 1.44 లక్ష?ల మంది రైతుల ఖాతాల్లో రూ.1009.15 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అలాగే రైతులకు ఇ-పట్టాదార్ పాస్ పుస్తకాలను

మిగతా2లో...

## గతంలో రైతుబంధు కోసం
# తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,జూలై 10:** తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునే దని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే

మిగతా2లో...

## నీటిపారుదల మంత్రిగా హరీష్
# చేసిందేమిటి?

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 10:** మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

మిగతా2లో...

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన




**తొలి అక్షరం/సిద్దిపేట,జూలై 10:** ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు. నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతు లతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం

మిగతా2లో...

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్
# డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్దరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల




## టిఆర్ఎస్‌ను గెలిపిస్తే..అక్క రాజ్యం
# చూపిస్తా...

- తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్కటిస్తాం
- గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క



**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,జూలై 10:** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీా సహకారం కావాలని ప్రజలను

మిగతా2లో...

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్ధుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



**తొలి అక్షరం/నల్లగొండ,జూలై 10:** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా

మిగతా2లో...

## రెండుచోట్ల ఓటు ఉంటే
# ఏడాది జైలు..

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి
- డీఎస్పీ సాఫ్ట్‌వేర్‌తో డూప్లికేట్ ఓట్ల ప్రక్షాళన
- రాష్ట్రంలో ఈ నెల 24 వరకు డిజిటలైజేషన్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 10:** రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా ఎవరైనా రెండుచోట్ల ఓటు కలిగి ఉంటే, వారికి ఏడాదిపాటు జైలు శిక్ష పడుతుందని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా రెండు ఓట్లు ఉన్న వారిని గుర్తించేందుకు డీఎస్పీ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి ఓటర్ల జాబితాను పూర్తిగా ప్రక్షాళన

మిగతా2లో...

# మళ్లీ మేమే..

(మొదటి పేజీ తరువాయి)

అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 2023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతి ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించి, పాపాల భైరవుడిని ఫామ్ హౌస్ లోనే బందీ చేశారని చెప్పారు. జరగబోయే కురుక్షేత్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరని అన్నారు. రాజకీయంగా పాలమూరు తనకు ప్రాణమైతే, ఖమ్మం జిల్లా గుండె లాంటిదన్నారు. బీఆర్ఎస్ అధినేత కే చంద్ర శేఖర్ రావు (కేసీఆర్) దొంగ సర్వేలు చేయించుకొని, ఆత్మతృప్తి పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ దొంగ సర్వేలు చేసే దొంగ ఏజెన్సీలు ఒక్క విషయం గుర్తుపెట్టుకోలంటూ ఎన్నికలు 2029లో జరుగుతాయని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదనీ, ఒకే ఇంట్లో రెండు గుంపులు ఉన్నాయని ఎద్దేవా చేశారు. "ఒకాయన కన్నె పల్లికి పోయి పంపులు ఆన్ చేయాలంటాడు. ఒకసారి మేడిగడ్డ కుంగితేనే ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోయాయి. మళ్లీ నీళ్లు నింపితే భద్రాచలం రాముడు మునుగుతాడు" అని హెచ్చరించారు. మీ దుష్ట రాజకీయాల కోసం మేడిగడ్డ నింపాలా ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి చేసుకున్న సర్వేలో కాంగ్రెస్ ఓడిపోతుందనే దుష్ప్రచారానికి దిగారనీ, ఎన్నికలు ఎప్పుడో, రిజర్వేషన్లు ఎలా మారుతాయో తెలియకుండా ఎవరైనా సర్వేలు చేస్తారా.. గెలుపు ఓటములు నిర్ణయిస్తారా? అని అడిగారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఇలాగే చెబితే జనం బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారన్నారు. బ్యాడుమేళం బ్యాచ్ లా బీఆరెస్ సర్వేల బ్యాచ్ తయారైందని ఎద్దేవా చేశారు. బీజేపీ లోకి వెళ్ళనని హరీశ్ రావు కేసీఆర్ పై ఒట్టేసి చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారనీ, ఆంధ్రా కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు వందల కోట్లు ఇచ్చారని కేసీఆర్ సొంత కూతురు, కేటీఆర్ సొంత చెల్లెలే చెబు తున్నదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అమలు చేసిన షాది ముబారక్, రైతు బంధు పథకాలను తాము కొనసాగి స్తున్నామని చెప్పారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని గుర్తుచేశారు. రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి, రైతు రుణమాఫీ అమలు చేశామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ నుంచి 26 పార్లమెంట్ స్థానాలకు 20 పార్లమెంట్ స్థానాలు గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పిలుపునిచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి కోరినట్టు మధిరకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తామన్నారు.

# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ. 1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

# టిఆర్ఎస్‌ను గెలిపిస్తే..అక్క రాజ్యం చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. మీ గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ. 2 లక్షల నుంచి రూ. 2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

**హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు**

**ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది**

**ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 10:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని



ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోం దన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నా యంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్ధాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ. 5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ. 10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ. 5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 10:** కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఉఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల పేర్కొన్నారు.

# రెండుచోట్ల ఓటు ఉంటే ఏడాది జైలు..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతోపాటు రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ పురోగతిని వెల్లడించారు.తెలంగాణవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ ప్రశాంతంగా సాగుతున్నదని, సేకరించిన పత్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందని వారు, ఓటు ఉండి ఫారం రాని వారు వెంటనే తమ పరిధిలోని బీఎల్‌వోను సంప్రదించాలని సూచించారు. అర్హులు అందరూ ఎన్యుమరేషన్ ఫారం నింపి ఇవ్వాల్సిందేనని, లేనిపక్షం లో ఓటరు జాబితాలో పేరు రాదని స్పష్టంచేశారు. ఒకవేళ ఇప్పుడు ఫారాలు రాకపో తే, ఆగస్టులో ఫారం-6, ఫారం-8 ఇస్తారని, వాటిని నింపి ఇవ్వవచ్చని పేరొన్నారు. 'సర్' ప్రక్రియ ముగిసిన తర్వాత కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే ఈసీఐ ఓటరు కార్డు అందిస్తుందని తెలిపారు. **89 లక్షల మంది 'అనామలీస్' ఓటర్ల గుర్తింపు** తెలంగాణలో తప్పుడు వివరాలు, అక్షర దోషాలు ఉన్న సుమారు 89 లక్షల మంది 'అనామలీస్' ఓటర్లను ఈసీఐ గుర్తించిందని, వారికి త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. 2002 నాటి డాటా లేని ఓటర్లకు నోటీసులు ఇచ్చి ప్రత్యేక సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఏజెన్సీ ఏరియాల్లో 59% ఫారాలు తిరిగి వచ్చాయని, పాతబస్తీలోని ఏడు నియోజకవర్గాల్లోనూ ఫారాలు అంది డిజిటలైజేషన్ సాగుతున్నదని చెప్పారు. ఓటు లేకపోతే సంక్షేమ పథకాలు ఇస్తరా? లేదా? అనేది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన ఈ సందర్భంగా పేరొన్నారు.ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ అప్‌డేట్‌ను ఎస్ఎంఎస్ రూపంలో ఎందుకు ఇవ్వడం లేదని అడిగిన ప్రశ్నకు.. ఇది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమని తెలిపారు. 30 ఏండ్లుగా ఒకే ఇంట్లో ఉంటున్నా, ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొంటున్నప్పటికీ, 'సర్'లో ఓటర్లు తమ ఓటును మళ్లీ పునరుద్ధరించుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. పట్టణ, నగర ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇండ్ల వద్దకు రావడం లేదన్న ప్రశ్నకు.. వారికి మున్సిపల్ సిబ్బందిని సహాయకులుగా నియమించినట్టు పేర్కొన్నారు.

# హజ్ యాత్రికులకు రూ. 10వేల రీఫండ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 10:** హజ్- 2026 యాత్రికులకు సంబంధించి రాష్ట్ర హజ్ కమిటీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు, హజ్ యాత్రికులకు రూ. 10వేల చొప్పున రీఫండ్ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా తెలిపారు.ఈ మొత్తాన్ని నేరుగా యాత్రికుల బ్యాంక్ ఖాతాల్లో ఆన్‌లైన్ కోర్ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విమాన ఇంధన ధరల పెంపు నేపథ్యంలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా సర్క్యులర్ నంబర్ 42 ప్రకారం.. ఇంకా చెల్లించని యాత్రికులు రూ. 10వేల చొప్పున నేరుగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు చెల్లించాలని సూచించారు. ఇప్పటికే 2,871 మంది యాత్రికులు సౌదీ అరేబియాకు వెళ్లినందున, మిగిలిన వారు ఈ నిబంధనను పాటించాలని కమిటీ కోరింది. యాత్రికులు ఈ విషయాన్ని గమనించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# గ్రామ పంచాయతీలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయిస్తున్న సర్పంచ్

**- ఎలినో ప్రభావాన్ని వివరించిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో రైతు సమావేశంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు - కేంద్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే ప్రతి పథకాలు పొందాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న ప్రతి పంటలు సాగు చేయాలని అలాగే వర్ష భావాన్ని దృష్టిలో పెట్టుకొని మన పొలాలలో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ రెవెన్యూ కంసంపల్లీ ఏ ఈ ఓ గౌరీ మరియు రైతులు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా చేయాలి.. సరిహద్దులు స్పష్టంగా నిర్ధారించారు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 10:** సర్వే పారదర్శకంగా చెయ్యాలని, హద్దులు స్పష్టంగా నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులకు సూచించారు. భూ వివాదాలను పరిష్కరించడానికి, భూముల హద్దులను కచ్చితంగా గుర్తించడానికి భూదార్ (భూభారతి) సర్వేను ప్రభుత్వం చేపట్టిందని, రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలు ఎంపిక చేయగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ రెవెన్యు, సర్వే అధికారులతో జిల్లాలోని డోర్నకల్ మండలంలో ఎంపిక చేసిన గుర్రాలకుంట, బూర్గంపాడు, ముల్కలపల్లి, బొద్దుగొండ నాలుగు గ్రామాలలో శుక్రవారం గుర్రాలకుంట గ్రామ పంచాయతీ పరిధి సరిహద్దులను రెవెన్యు, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు గ్రామ సరిహద్దులను తెలిపే వివరాలను మ్యాప్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీఎస్ (ఱ+ూా), రోవర్స్ ద్వారా సరిహద్దు తగాదాలు లేకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా హద్దుల నిర్ధారణ జరుగుతోందని, ఈ సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూమికి ప్రత్యేకమైన ఐడెంటిఫికేషన్ నంబర్‌గా 'భూదార్' (దీష్ట్రశీశీసష్ట్రుఘుతీ) కేటాయించబడుతుందని అన్నారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారిస్తామని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూముల సైతం నిర్ధారణ అవుతాయన్నారు. భూసర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేస్తామన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని గ్రామ సరిహద్దులు నిర్ణయించేటప్పుడు చుట్టు ప్రక్కల రైతులకు సమాచారం, నోటీసులు అందించాలని, సర్వే అధికారులు ముందస్తు ప్రణాలికలు తయారు చేసుకొని సరిహద్దులను నిర్ణయించాలని అన్నారు. సరిహద్దుల సర్వే త్వరగా, పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన బౌండరీ మ్యాపింగ్ ఉండటం వల్ల భవిష్యత్తు లో ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు, వివాదాలు తలెత్తవని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, పొరుగు రైతుల సమక్షంలో సరిహద్దులు నిర్ధారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీల నలో జిల్లా కలెక్టర్ వెంట మహబూబాబాద్ ఆర్.డి.ఓ రాజేశ్వరీ, సర్వే ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, డోర్నకల్ తహసిల్దార్ రఘువీరారెడ్డి, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడిలో ఉద్రిక్తత ఏఐఎస్ అరెస్టులు

**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ అరెస్ట్**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మినిస్టర్స్ క్వార్టర్స్‌కు జరిగిన ముట్టడిలో ఘర్షణ మరియు ఉద్రిక్తత చోటుచేసుకుంది. విద్యార్థుల పెద్దసంఖ్య ముట్టడికి ప్రయత్నించగా స్థానిక పోలీసులు ఆందోళన అదుపుచేసే ప్రయత్నంలో పలుమార్లు మార్గదర్శక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో AISF తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశవర్ధన్ రెడ్డి ప్రధాన నేతలుగా పాల్గొన్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్, గోల్కొండ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అదనంగా ఇతర పలుసంఖ్యా విద్యార్థి నేతలు కూడా నిర్బంధింపబడ్డారని స్థానిక పోలీసులు తెలిపారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వన్నిరోధక చర్యలపై నిరసిస్తూ విశేషంగా మా అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ముట్టడికి దిగినట్లు పేర్కొన్నారు. వారు ప్రధానంగా విద్యా సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయ నియామకాలు, విద్యారంగానికి సంబంధించి నిధుల కేటాయింపు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడటంతో పోలీసులు ఘటనా స్థలాన్ని నియంత్రించడానికి బలవంత చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. విద్యార్థి నేతలు తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్టు ఆరోపించి అరెస్టుల వెనుకపొయ్యే విధానాన్ని ఖండించారు. వారు తమ ఉద్యమాన్ని శాంతపూర్వకంగా కొనసాగిస్తామని, సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# సేవే లక్ష్యంగా.. బేడ బుడగ జంగం అభివృద్ధికి వానరసి స్వామి నిరంతర కృషి

**సొంత నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు**

**కమ్యూనిటీ హాల్‌కు తాగునీటి**

**సమస్యకు శాశ్వత పరిష్కారం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** సమాజాభివృద్ధికి నాయకత్వం అంటే పదవి మాత్రమే కాదు, సేవా భావం కూడా ఉండాలని నిరూపిస్తూ ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు వానరసి స్వామి మరోసారి ఆదర్శంగా నిలిచారు. సంఘం అవసరాలను గుర్తించి, తన సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేయించి ప్రారంభించడం ద్వారా సంఘ సభ్యుల ప్రశంసలు అందుకున్నారు. ఇప్పటికే షాద్‌నగర్ బేడ బుడగ జంగం సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తన సొంత స్థలాన్ని విరాళంగా అందించగా, ఇప్పుడు ఆ హాల్‌కు అత్యంత అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు వానరసి స్వామి ముందుకు రావడం విశేషం. బోర్‌వెల్ ఏర్పాటు కావడంతో కమ్యూనిటీ హాల్‌కు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని సంఘ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. వానరసి స్వామి మాట్లాడుతూ...బేడ బుడగ జంగం సంఘం అభివృద్ధి నా బాధ్యతగా భావిస్తున్నాను. సంఘానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎప్పటికీ ముందుంటాను. భవిష్యత్తులో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంఘ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘ పెద్దలు, నాయకులు, సభ్యులు వానరసి స్వామి సేవాభావాన్ని కొనియాడారు. వ్యక్తిగత నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మందికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పదవిని సేవకు వేదికగా మార్చుకుంటూ సంఘ సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తూర్పాటి వెంకటేష్, వానరసి యాదయ్య, సదుల ఆంజనేయులు, సదుల బాలకృష్ణ, సదుల యాదయ్య, మోటం యాదయ్య, తూర్పాటి దశరథ, సదుల స్వామి, తూర్పాటి మొగులయ్య, సదుల పెట్టయ్య, సదుల ఆనంద్, వానరసి జగన్ తదితర నాయకులు, యువకులు, సంఘ సభ్యులు పాల్గొని వానరసి స్వామిని ఘనంగా అభినందించారు.

## తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు

# షాద్‌నగర్‌లో విశేష స్పందన

**ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం**

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విద్యార్థి సంఘాల డిమాండ్**






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ షాద్‌నగర్ నియోజకవర్గంలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమానికి విద్యార్థులు మద్దతు తెలుపగా, పలు విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను 27 వేల నుంచి 4 వేలకు కుదించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీంకు రూ.250 కోట్లు విడుదల చేయాలని, జాతీయ విద్యా విధానం2020 (NEP-2020)ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఫీజుల నియంత్రణ విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రూ.10,500 కోట్లకు పైగా ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ. నెం. 7, 8, 9 ద్వారా ఉపకార వేతనాల పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను విరమించుకోవాలని, విద్యార్థులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, సాయి, రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్, చరణ్, రామ్‌చరణ్, అవేజ్, సోహేల్, అబ్బు, రాజు, ప్రవీణ్, శివతో పాటు పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బీఎల్‌వోలకు పూర్తిస్థాయి శిక్షణ అవసరం

**• ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ అసంపూర్ణం • ఆందోళనలో ఓటర్లు • 5వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పున్నం చందర్**







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఎస్ఐ ఆర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) డ్రైవ్ మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పున్నం చందర్ వెల్లడించారు. కమ్యూనిటీ హాళ్లు, స్కూళ్లు, కాలనీలలో క్యాంపులు పెట్టి కొంతమందికే అందజేత పూర్తయ్యిందంటున్న అధికారులు..క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితి ఫారాలు అందుకున్న వారు తక్కువ మందే.. ఎస్ఐ ఆర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) డ్రైవ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గందరగోళంగా జరుగుతోందనే 5వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ పున్నం చందర్ ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, నమోదు పత్రాలు పంపిణీ చేయాల్సిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) క్షేత్రస్థాయిలో పనిచేసే క్రమంలో పూర్తిస్థాయి అవగాహన కొరవడిందని ఆరోపిస్తున్నారు. బీఎల్వోలు 'సర్' పని ఒత్తిడి బాధ్యతలతో ఆందోళన చెందుతున్నారు. రోజూ 50 ఇళ్లకు వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి. కానీ, వారు ఆ లక్ష్యాన్ని పూర్తి చేయకలేకపోతు న్నారు. కమ్యూనిటీ హాళ్లు, స్కూళ్లు, కాలనీల్లో కొన్ని చోట్ల క్యాంపులు ఏర్పాటు చేసి పత్రాలను అక్కడికి వచ్చే ఓటర్లకు ఇస్తున్నారే తప్ప, చాలా చోట్ల ఇంటింటికీ వెళ్లట్లేదు. కానీ అధికారులు మాత్రం నియోజకవర్గాల వారీగా ఫారాల పంపిణీ పూర్తయిందని చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నట్టు వెల్లడైంది. కొంతమంది మాత్రమే తమకు ఫారాలు అందాయని చెప్పగా... కొంతమంది తమకు బీఎల్ వోలు ఫారాలు ఇవ్వలేదని చెప్పారు. ఇలా పంపిణీ ప్రక్రియ వాస్తవంగా ఎంతవరకు పూర్తయిందనే అంశంపై స్పష్టత లేకపోవడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అపార్టుమెంట్లు, ఉద్యోగులు అధికంగా నివసించే ప్రాంతాల్లో చాలామందికి ఇంకా ఫారాలు అందలేదని స్థానికులు చెబుతున్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే నియోజక వర్గవారీగా రోజువారీ పురోగతి, పంపిణీ శాతం, మిగిలిన ఇళ్ల సంఖ్య వంటి వివరాలను బహిరంగంగా ప్రక టించాలని సూచిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ఓటు ఉంటుందా? ఉండదా? అనే సందేహం ఓటర్లలో వ్యక్తమవుతోందని తెలిపారు.

# దొంగల పాలవుతున్న ఆవులు

**● రోడ్డున పడ్డ బీద కుటుంబం ● న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన ● ఇప్పటికే 5 సార్లు ఆవులను ఎత్తుకెళ్లిన దొంగలు ● గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ గ్రామస్థుల ఆందోళన ● పోలీస్ పెట్రోలింగ్ రోజు చేయాలనీ కోరుతున్న బాధితులు**






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** కుటుంబ జీవనం కొరకు లక్షలు అప్పుచేసి తెచ్చుకున్న ఆవులను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన గ్రామం లో కలకలం రేపుతుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం దూస్కల్ గ్రామం లో దొంగల బెడదా ఎక్కువతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయానికి వస్తే దూస్కల్ గ్రామానికి చెందిన ఇటమోని శ్రీశైలం అనే రైతుకు చెందిన ఆవులను నిన్న రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబానికి జీవనదారమైన జీవాలను ఎత్తుకెళ్లడం తో తమ కుటుంబం రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది గ్రామం లో 5 వ సారి అని ఇంతకుముందు కూడా నలుగురి రైతుల ఆవులను దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపారు. ఇప్పటికే గ్రామం లో మొత్తం 15 ఆవులు దొంగతనానికి గురి అయ్యాయని అన్నారు. ఇంతకు ముందు గ్రామం లో పోలీస్ పెట్రోలింగ్ బండి తిరిగేదని ఈ మధ్యన పెట్రోలింగ్ వాహనం రావడం లేదని గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెట్రోలింగ్ వాహనం గ్రామం లో తిరిగితే దొంగతనాలు జరిగే అవకాశం తగ్గుతుందని తెలిపారు. మాకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించి న్యాయం చేయాలనీ బాధితులు కోరుతున్నారు. గ్రామం లో సీసీ కెమెరాలు కూడా లేవని గ్రామ సర్పంచ్ కు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని ఇప్పటికైనా గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. ఇందులో ఇటమోని చందు, చాకలి శేఖర్, ఇటమోని మల్లేష్, ఇటమోని మధుప్రియ, ఘనపురం నర్సింహా, కల్లేపల్లి శ్రీనివాస్, కల్లేపల్లి రవి, అల్లం సిద్దు తదితరులు ఉన్నారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీ 10వ వార్డులో SIR ఇంటింటి సర్వే ముమ్మరం

**● గడువు సమీపిస్తున్న నేపథ్యంలో సిబ్బందికి కీలక సూచనలు చేసిన సీడీపీఓ ఉదయ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేను వేగవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూక్‌నగర్ సీడీపీఓ ఉదయ ముఖ్య అతిథిగా పాల్గొని సర్వే పనులను పరిశీలించారు. సార్ కార్యక్రమం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో సర్వేను వేగంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. ప్రతి అర్హులైన ఓటరిని గుర్తించి, వారి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటీ పుష్పలత, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్, నర్సింహారెడ్డి, బీఎల్ఓ, అంగన్‌వాడీ టీచర్ కవిత, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

**● కడియాల కుంట తండాలో**

**SIR ప్రక్రియను పరిశీలించిన రాయికల్ శ్రీనివాస్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా ఫరూక్‌నగర్ మండలంలోని కడియాల కుంట తండాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో తప్పకుండా నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేయించుకోవడంతో పాటు SIR ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప, దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్, ప్రవీణ్, బాలు నాయక్, మోహన్ నాయక్, హైదర్ గోరి, భరత్, పుల్లారెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ ఉద్యోగులచే వరంగల్ టీఎన్జీవోస్ కార్యవర్గమునకు అభినందన సమావేశం





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా వేటర్నరీ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గాజె వేణుగోపాల్,పాలకుర్తి సదానందం కోశాధికారి కిరణ్ లకు ఆత్మీయ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ వెటర్నరీ శాఖకు చెందిన ఉద్యోగి జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం మా శాఖ కి గర్వకారణమని,జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ సంఘంలో గత 20 సంవత్సరాల నుండి తాలూకా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ హోదాలలో పనిచేసిన నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగుల అందరి సహకారంతో రానున్న కాలంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ సమిష్టిగా పనిచేసి కేంద్ర సంఘం పిలుపునిచ్చే ఏ కార్యక్రమాలైనా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై తమ హక్కుల సాధన కోసం పాటుపడాలని అన్నారు వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బింగి సురేష్ మాట్లాడుతూ తన సోదర సమానుడైన వేణుగోపాల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు తెలుపుతూ మున్ముందు మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రమేష్, గణేష్,జనగామ జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్షులు,జిల్లా కోశాధికారి హఫీజ్,కార్యదర్శి శ్రీధర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ పాషా,ఈసీ మెంబర్ షికర్మియా,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల ఉపేందర్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మణ్,ములుగు జిల్లా కార్యదర్శి సుదర్శన్ సిటీ కోశాధికారి శ్రీనివాస్,విజేందర్ యాదగిరి సాయి రవికుమార్ మరియు ఉమ్మడి జిల్లా వెటర్నరీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 12న ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ నిర్వాహకులు వడ్డీ లలితా రావు,హసీనా సంయుక్తంగా తెలిపారు. హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లలితారావు,హసీనా మాట్లాడుతూ...అంబేద్కర్ భవన్లో ఈనెల 12న కాజీపేట,హనుమకొండ,వరంగల్ ప్రాంతాల వారి కోసం ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని,ఈ ఫ్యాషన్ షో లో వివిధ కేటగిరీలలో పురుషులు,స్త్రీలు,గృహిణులు,చిన్నపిల్లలు,వయోవృద్ధులు పాల్గొనవచ్చు అన్నారు. ఈ పోటీలో పాల్గొనుటకు మోడల్స్ ఒక్కొక్కరికి ఎంట్రీ ఫీజు 999 రూపాయలు నిర్ణయించడం జరిగిందని,ట్రై సిటీలోని యువత,స్త్రీలు,పిల్లలు,వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు,యూట్యూబర్లు,మోడల్ రంగంలో నిష్ణాతులు కోసం పాల్గొంటున్నారని,ఈ అవకాశాన్ని మోడల్స్ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ నిర్వాహకులు వనజ,రోషిని,సనాత బస్సుమ్,మహిత తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యం



**● అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి ● పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 10:** బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచించారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన భరోసా సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, బాధితులకు న్యాయ, వైద్య, మానసిక పరామర్శ, రక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నివారణకు పాఠశాల స్థాయిలోనే పోక్సో (రూజూూ) చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తమ హక్కులు, రక్షణ చట్టాలు, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో అ బాధితులకు న్యాయ, వైద్య, మానసిక పరామర్శ, రక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నివారణకు పాఠశాల స్థాయిలోనే పోక్సో (రూజూూ) చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తమ హక్కులు, రక్షణ చట్టాలు, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం కలిగేలా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమం విషయంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. "అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం అందుతుందని,ప్రతి శాఖ ఒకరికొకరు సహకరిస్తూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు . అలాగే సమాజంలో శాశ్వత మార్పు కోసం పాఠశాల స్థాయిలోనే పిల్లలకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్య నారాయణ మూర్తి , జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డా.శ్రీనివాస్ , బాల రక్షక్ భవన్ కోఆర్డినేటర్ చైతన్య , డి.ఎల్.ఎస్.ఏ అడ్వకేట్ రాజ్ కృష్ణ, భరోసా కేంద్రం, సఖీ కేంద్రం, షీ – టీమ్స్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు

**● లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఎర్నం శ్రీరాములు జన్మదిన సందర్భంగా**

**● నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ శ్రీనివాస్**




**తొలి అక్షరం/నెక్కొండ జులై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ యర్నం శ్రీరాములు జన్మదినాన్ని పురస్కరించుకుని ఉచిత షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది గ్రామస్థులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా లయన్ యర్నం శ్రీరాములు మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య శిబిరాల ద్వారా కొత్తగా షుగర్, బీపీ వంటి వ్యాధులతో బాధపడుతున్న పలువురు గుర్తింపబడుతున్నారని, ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. చంద్రశేఖర్, ట్రెజరర్ లయన్ మదిపెద్ది వెంకటేష్, బెజ్జం ప్రేమ్ కుమార్, చింత కరుణాకర్, నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు లయన్ వై.శ్రీరాములు పుట్టినరోజు ను పురస్కరించుకొని నాగారం లో గల దేవాలయం లో పూల మొక్కలు నాటడం జరిగింది.

# విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు భానోత్ వినోద్ కుమార్.**






**తొలిఅక్షరం/నెక్కొండ జూలై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో ఎస్,ఎఫ్, ఐ,ఏ ఐ ఎఫ్ ఎస్, పీ డి ఎస్ యు ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ స్థానిక వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బందు చేయడం జరిగింది.అనంతరం వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్, ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు కొమ్ముక రవి, పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు, ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు లేవని అన్నారు, గురుకులాలకు ,సంక్షేమ హాస్టళ్లకు, సొంత భవనాలు లేవని అన్నారు, రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు, ప్రవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు, ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని ఏర్పాటు చేయాలని అన్నారు,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు రెగ్యులర్ ఎంఈఓ డీఈవో లను నియమించాలని, యూనివర్సిటీలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు అతిరం, అంజి, చరణ్, ఏఐఎస్ఎఫ్ వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం







**తొలి అక్షరం/రామన్నపేట జులై 10:** ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ రామన్నపేట మండలంలో విజయవంతమైంది.మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించి బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో తగిన ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, డిజిటల్ బోధన వంటి అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం విరమించుకొని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలో ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, తుర్కపల్లి లోకేష్, బూడిద ఆదిత్య, అప్పం అభిరుప్, నవదీప్, భూక్య సంతోష్,లోకేష్ శివమణి,నాగటి,చందు, నరేష్, జస్వంత్, సంజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


# ఏరియావైజ్‌గా సర్ ఓటర్ల జాబితాను వేగవంతం చేయాలని ఆదేశించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద.





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ ) తెలిపిన వివరాల ప్రకారం, బూత్ స్థాయి అధికారులు (బి యల్ ఓ స్ ) ఓటర్ల ఇంటింటి ధృవీకరణ ప్రక్రియను చేపట్టడానికి జూలై 24, 2026 వరకు గడువు విధించారు.ఈ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ముఖ్యమైన షెడ్యూల్ క్రింది విధంగా ఉన్నాయి: ప్రధాన ఉద్దేశం & ప్రక్రియ ఓటరు జాబితా ప్రక్షాళన: నకిలీ (డూప్లికేట్) ఓట్లను ఏరివేయడం, మరణించిన లేదా శాశ్వతంగా వలసవెళ్లిన వారి పేర్లను తొలగించడం, మరియు అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. దాదాపు 25 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో ఇంతటి భారీ స్థాయి సమగ్ర ధృవీకరణ ప్రక్రియ జరుగుతోంది. ఇంటింటికీ బి యల్ ఓ ల సర్వే: జూన్ 25న ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, బి యల్ ఓలు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్లకు ముందే కొంత సమాచారంతో నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను (రెండు కాపీలు) అందిస్తున్నారు. ఓటర్లు తమవివరాలను సరిచూసుకుని, పూర్తి చేసినఒక ఫారాన్ని బియల్ ఓ కి అందించాలి. రెండో కాపీని రసీదు ( అక్నాలెడ్జిమెంట్ ) గా తమ వద్దే ఉంచుకోవాలి. 2002 జాబితాతో మ్యాపింగ్: ఈసారి ప్రత్యేకంగా ప్రస్తుత ఓటరు వివరాలను 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం తప్పనిసరి చేశారు. ఒకవేళ ఓటరు ఇంట్లో అందుబాటులో లేకపోతే, బియల్ ఓ లు కనీసం మూడు సార్లు ఆ ఇంటికి వెళ్తారు.ఆన్‌లైన్ సదుపాయం: ఓటర్లు ఫిజికల్ ఫారాలు ఇవ్వడంతో పాటు అధికారిక వెబ్‌సైట్ ఓటర్స్. ఈ సి ఐ. జివో వి. ఇన్. ) ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ముఖ్యమైన తేదీల షెడ్యూల్ ప్రక్రియ / మైలురాయిగడువు / తేదీ బి ఎల్ వో ల ఇంటింటి ధృవీకరణ సర్వేజూన్ 25 జూలై 24, 2026 పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణజూలై 24, 2026 లోపు ముసాయిదా ఓటరు జాబితా (డ్రాఫ్ట్ రోల్ ) ప్రచురణజూలై 31, 2026 అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ గడువుజూలై 31 ఆగస్టు 30, 2026 నోటీసుల జారీ, విచారణ & పరిష్కారాల కాలంజూలై 31 సెప్టెంబర్ 28, 2026 తుది ఓటరు జాబితా ( ఫైనల్ రోల్ ) విడుదలఅక్టోబర్ 1, 2026 గమనిక: జూలై 31న ముసాయిదా జాబితా వచ్చిన తర్వాత, అందులో ఏవైనా తప్పులున్నా లేదా మీ పేరు విస్మరించబడినా.. ఫారమ్-6 (కొత్త నమోదు) లేదా ఫారమ్-8 (సవరణలు/మార్పులు) ద్వారా ఆగస్టు 30 లోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

# నూతన ఎంఈఓను సన్మానించిన ఉపాధ్యాయులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 10:**
రామన్నపేట మండలం నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన తంగెళ్ల. సురేందర్ రెడ్డిని ఎంపీ యుపిఎస్ నీర్నెముల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవి ఉపాధ్యాయులు కాకి. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారిని నియమించాలి




**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖకు వైద్య విధాన పరిషత్ కమిషనర్ ను వెంటనే నియమించాలని బ్రాంచ్ అధ్యక్షులు టి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖలో అతి కీలకమైన వైద్య విధాన పరిషత్ లో గత కమిషనర్ మే నెలలో పదవీ విరమణ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ స్థానంలో ఎవరినీ పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారిని నియమించక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి జాయింట్ యాక్షన్ కమిటీ, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన ప్రదర్శననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు బదిలీ అయిన హాస్పిటల్స్ లో పనిచేస్తున్న టీ వీ వీ పీ ఉద్యోగులను టీ వీ వీ పీ హాస్పిటల్స్ లో సర్దుబాటు ప్రక్రియ ఆలస్యం కావడం, సాధారణ బదిలీలలో ఏర్పడ్డ సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడం, ఉద్యోగుల పదోన్నతులు, ఉద్యోగుల సర్వీసెస్ క్రమదద్దీకరణ నిలిచిపోవడం,190 జీ . ఓ అమలులో జాప్యం కావడం, కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు లో ఆలస్యం కావడం ఇంకా ఇలాంటి అనేక రకాల సమస్యల పరిష్కారానికి, ఆయా విషయాల గురించి తమ ఉన్నతాధికారులకు విన్నవించుకొనే అవకాశం లేని పరిస్థితి ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అర్హులైన, అనుభవజ్ఞులైన వైద్యాధికారిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మారబోతున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు పూర్తిస్థాయి డైరెక్టర్/ కమిషనర్ ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్, శ్రీలత, రమేష్, గణేష్, వాసంతి, జ్యోతి, సంగీత, ప్రసన్న, సుశీల, శారద, మాలిక్, నాగవర ప్రసాద్, పాల్గొన్నారు.

# సబ్సిడీపై కందులు అందుబాటులో ఉన్నాయి

- రైతులు మెట్ట పంటల వైపు మొగ్గు చూపాలి
- ఏజాజ్ అలీ ఖాన్ వ్యవసాయ అధికారి రామన్నపేట




**తొలి అక్షరం/రామన్నపేట జులై 10:** రామన్నపేట మండల కేంద్రంలో రైతు వేదిక నందు నాలుగు కేజీల కందుల బ్యాగు 400 రూపాయలకు అందుబాటులో సబ్సిడీపై ఉన్నది. రైతులు మెట్ట పంటల వైపు మొగ్గు చూపాలని రామన్నపేట మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్ తెలిపినారు. రామన్నపేట మండలంలో ప్రస్తుత వర్షాకాల సమయంలో మండల వ్యాప్తంగా 42,000 ఎకరాల పంట భూములు రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపినారు. ప్రస్తుతం 29 వేల ఎకరాలు వరి పంటకు 9000 నుంచి 9500 వరకు పత్తి పంటకు ఉద్యానవన పంటలు మరియు మెట్ట పంటలు కందులు పెసర్లు, బొబ్బర్లు చిరుధాన్యాలు 1000 నుంచి 1500 ఎకరాల వరకు అందుబాటులో సాగులో ఉన్నవి అని. రైతులు ప్రస్తుతం వ్యవసాయం ద్వారా పంట నమోదు కార్యక్రమం చేయించుకుంటే మాత్రమే రైతుబంధు అందుబాటులో ఉంటుంది అని రైతులు నీరు అందుబాటులో లేని భూముల్లో కంది పంట చిరుధాన్యాల వైపు వెళ్లడం ద్వారా ఆయా భూములకు పంట నమోదు కార్యక్రమం చేయడం జరుగుతుంది అని రైతులు కేవలం వరి పంట పత్తి పంట కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని తెలిపినారు. రామన్నపేట మండల కేంద్రంలో రైతు వేదిక నందు కందులు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మెట్ట ఆధారిత రైతులు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ ఏఈవోలు శ్రీనివాస్ కీర్తనపెస్టిలైజర్ డీలర్లు. సుభాష్‌వహీద్ గంగుల వెంకటరెడ్డిశ్రీనివాసరెడ్డి చల్ల యాదయ్యతదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఈటల రాజేందర్



**తొలి అక్షరం/వలిగొండ, జులై 10:** భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ రాస వెంకట్ ముదిరాజ్ గారి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక వలిగొండ శివ సాయి ఫంక్షన్ హాల్ జరిగిన ఫంక్షన్కు హాజరైనారు. ముఖ్య అతిథులు: శ్రీ ఈటెల రాజేందర్ గారు (గౌరవ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు) డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు (మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు) ఈ శుభ కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారులను ఆశీర్వదించారు,వలిగొండ బిజెపి నాయకులు, ఏలే చంద్రశేఖర్ బోల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర అలంకారముకు హాజరైన భువనగిరి ఎమ్మెల్యే



**వలిగొండకు చెందిన డాక్టర్ రాస వెంకట్ ముదిరాజ్ కూతుర్ల వస్త్రాలంకారముకు**

**హాజరైన కుంభ అనిల్ కుమార్ రెడ్డి**

**తొలి అక్షరం/వలిగొండ, జులై 10:** ఈరోజు వలిగొండ కు చెందిన డాక్టర్ రాసవెంకట్ ముదిరాజు కూతుర్ల నూతన వస్త్ర అలంకరణ, హాజరై, వారిని ఆశీర్వదించిన భువనగిరి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వివిధ మండల నాయకులు, హాజరైనారు.

# షర్మిల నాయకత్వంపై అసంతృప్తి?.. ఏపీ కాంగ్రెస్‌లో మార్పు డిమాండ్

## No.1 న్యూస్ సర్వేలో సుంకర పద్మశ్రీ పేరుకు అత్యధిక మద్దతు

## రాష్ట్రంలో పార్టీ పునర్వైభవానికి సమర్థ నాయకత్వమే మార్గమంటున్న కాంగ్రెస్ వర్గాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జులై 10:** అమరావతి దేశ స్వాతంత్ర్యం అనంతరం అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ దశాబ్దాల పాటు తిరుగులేని ఆధిపత్యం ఉండేది. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 1983 వరకు కాంగ్రెస్ వరుసగా అధికారంలో కొనసాగగా, అనంతరం టీడీపీ ఆవిర్భావంతో రాజకీయ సమీకరణాలు మారాయి. అయినప్పటికీ 1989లో, ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర రాజకీయాల్లో తన ముద్ర వేసింది.అయితే 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీనపడింది. రాష్ట్ర విభజనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పటి నుంచి జరిగిన 2014, 2019, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ గెలుచుకోలేకపోవడం, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు సాధించలేకపోవడం పార్టీ పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని పార్టీ వర్గాలే చెబుతున్నాయి.రాష్ట్ర విభజన అనంతరం రఘువీరా రెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు పీసీసీ అధ్యక్షులుగా పనిచేసినప్పటికీ పార్టీ పునరుద్ధరణలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదనే అభిప్రాయం ఉంది. అనంతరం 2024లో వైఎస్ షర్మిలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించడంతో పార్టీకి కొత్త ఊపు వస్తుందని అధిష్ఠానం ఆశించింది.అయితే షర్మిల నాయకత్వంపై ప్రస్తుతం పార్టీ అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తమవుతోందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ నిర్మాణం, కేడర్ బలోపేతం, ప్రజా సమస్యలపై ఉద్యమాల కంటే వ్యక్తిగత రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని ఆ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు తీసుకురావాలంటే నాయకత్వంలో మార్పు అవసరమనే అభిప్రాయం క్రమంగా బలపడుతోందని సమాచారం.ఇలాంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వం ఎవరు అందించగలరనే అంశంపై No.1 న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్లు పేర్కొన్న సర్వేలో ఆశ్చర్యకర ఫలితాలు వెలువడినట్లు వెల్లడించింది. ఆ సర్వే ప్రకారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అత్యధికంగా ప్రతిపాదించిన పేరు AICC సభ్యురాలు సుంకర పద్మశ్రీ అని పేర్కొంది.సుంకర పద్మశ్రీ పార్టీ పట్ల దీర్ఘకాలిక నిబద్ధత కలిగిన నాయకురాలని, పార్టీ కష్టకాలంలోనూ కాంగ్రెస్‌ను వీడకుండా పనిచేశారని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆమెకు మద్దతుగా నిలుస్తున్న వర్గాలు చెబుతున్నాయి. వివాదాలకు దూరంగా ఉంటూ అన్ని వర్గాల నాయకులను కలుపుకొని వెళ్లగల నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను తిరిగి బలోపేతం చేసే సామర్థ్యం ఉందని పలువురు కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నట్లు సర్వేలో పేర్కొంది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయిన ప్రస్తుత పరిస్థితుల్లో, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సమర్థ నాయకత్వాన్ని ఏర్పాటు చేసి పార్టీకి పునర్వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ వర్గాలు అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తున్నాయని సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో వైఎస్ షర్మిల స్థానంలో సుంకర పద్మశ్రీకి పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోందని No.1 న్యూస్ తన సర్వేలో వెల్లడించింది.అయితే ఈ సర్వేలో వెల్లడైన అభిప్రాయాలను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటుంది? రాష్ట్ర నాయకత్వంలో మార్పు దిశగా అడుగులు వేస్తుందా? లేక ప్రస్తుత నాయకత్వానికే కొనసాగింపు ఇస్తుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# రామన్నపేట నూతన ఎంఈఓగా తంగెళ్ల సురేందర్ రెడ్డి





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 10:** రామన్నపేట నూతన ఎంఈఓ గా తంగెళ్ల. సురేందర్ రెడ్డి శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించినారు. అనంతరం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని విద్యార్థులకు అందజేస్తానని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా పనిచేస్తానని తెలిపినారు.

# గోపగాని సూరయ్య మనవరాలుని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

- బిఆర్ఎస్ నాయకులు (లైవ్ ) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్.
- అజ్మీర మంగ్య నాయక్ తండ పిఏసిఎస్ డైరెక్టర్ మాలోత్ శివ లాల్ నాయక్.



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రెడ్లవాడ గ్రామంలోనీ బిఆర్ఎస్ నాయకుడు గోపగని సూరయ్య మనవరాలుకు అన్నారం షరీఫ్ వద్ద కర్ణ వేదన ( చెవికుట్టించుడు) ఫంక్షన్ సందర్భంగా హాజరు అయినా చిన్నారి పేరు అశ్విర్థి చిన్ని , ఈ కార్యక్రమానికి హాజరైన రెడ్లవాడ పిఏసిఎస్ డైరెక్టర్ మాలోత్ శివలాల్ నాయక్, లైవ్ అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్, బి, ఆర్,ఎస్, నాయకుడు ప్రవీణ్, వెంకన్న, వర్డ్ నెంబర్ రమేశ్,ధనజీయా నాయక్, సూర్య నాయక్,బాలాజీ, కస్నా నాయక్ తదితరులు పాల్గొనారు.

## దంపతులిద్దరి మరణంతో అనాధలైన పిల్లలను పరామర్శించిన తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు,మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధి నుండి ఇటీవల ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన విషాద ఘటనలో మృతి చెందిన రవికుమార్, శిరీష దంపతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ .ఈ సందర్భంగా దంపతుల చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య , మాజీ సర్పంచ్ బొల్లబోయిన వీరస్వామి , మాజీ ఎంపిటీసీ బానోతు వాగ్య , మాజీ సర్పంచ్ బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.భావితరాలకు అండగా నిలవాలని, బాధిత కుటుంబానికి మనోధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు.

## కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట జులై 10:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి 43 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్ పై ఇంటింటి ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 10:** రామన్నపేట మండలందుబ్బాక గ్రామంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి కి వెళ్లి సార్ పారాలు నింపి బి ఎల్ ఓ లకు అందజేడం జరుగుతుంది .ఇంకా ఫార్మ్ ఇవ్వని వారు శనివారం ఆదివారం వరకు ఇవ్వండి అని ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. అనంతరం ఫోటో ఆధార్ తీసుకోని.తప్పక సార్ ఫార్మ్ ఇవ్వండి లేని యెడల ఓటు పోతుందాని ప్రభుత్వ పతకాలు రావు. తప్పక ఫార్మ్ ఇవ్వాలని టిఆర్ఎస్ గ్రామ శాఖ.దుబ్బాక. ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల. రాంబాబు నీల. చెన్నకేశవులు భైరోజు. పురుషోత్తం ఆకుల. పురుషోత్తం గట్టు. బిక్షమయ్య గట్టు. వీరయ్య గుండాల. రామ్ నర్సు బద్దుల . ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# 339 కోట్లతో రామన్నపేటలో డబుల్ లైన్ రోడ్ శంకుస్థాపన



**తొలి అక్షరం/రామన్నపేట జులై 10:** తేదీ 12/07/26 ఆదివారం రోజున ఉదయం 10 గం రామన్నపేట పట్టణ కేంద్రంలో, చిట్యాల నుండి భువనగిరి ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబుల్ లైన్ రోడ్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న రహదారులు, భవనాల సినిమా ఆటోగ్రాఫి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల .కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేస్తున్నారు, ఇట్టి రోడ్ల అంచనా విలువ 339.59 కోట్లతో ఐదు రోడ్ల అంచనా 109.3 కిలోమీటర్లు పొడవుతో ఏర్పాటు చేయనైనది కావున ఇట్టి కార్యక్రమం తర్వాత రామన్నపేట జూనియర్ కళాశాలలో సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది, కావున రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభ జయప్రదం చేయాలని పున్న. జగన్మోహన్ రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులుపత్రికా ప్రకటనలో తెలిపినారు.

# లావుద్య వాగ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ సమగ్ర (సర్ )నిర్వహణ.

**- లావుద్యా వాగ్యా నాయక్ తండా సర్పంచ్ భూక్య బాజీ మిట్టు నాయక్.**

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని లౌడియా వాగ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ లో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం నిర్వహించిన లావుద్య వాగ్యా నాయక్ తండా సర్పంచ్ భూక్య భాజు మిట్టు, నెక్కొండ మండలంలోని లావుద్య వాగ్యా నాయక్ తండా గ్రామంలో బి ఎల్ వో లు మరియు బి ఎల్ ఎ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సర్వే కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆదేశానుసారం, గ్రామ సర్పంచ్ లిభూక్య భాజు మిట్టు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీపీఓ ( జి, పి,ఓ ) కొమురయ్య , సీనియర్ ఫీల్డ్ అసిస్టెంట్ లావుద్య పుల్య , బి ఎల్ వో సుధ , అంగన్‌వాడీ టీచర్ మహేంద్ర , మరియు ముఖ్య నాయకులు భూక్య విజన్ , భట్టు శ్రీను , భట్టు వినోద్ , గ్రామ సిబ్బంది, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

- షాద్‌నగర్ 26వ వార్డులో విజయవంతంగా SIR కార్యక్రమం కౌన్సిలర్ ఎస్‌పి శివ

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 10:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ శివ ఎస్‌పి, మున్సిపల్ అధికారులు, బీఎల్‌వోలు, వార్డు ప్రజలు పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల మార్పులు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి పరిశీలించారు. అలాగే SIR ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శివ ఎస్‌పి మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకొని ఓటరు జాబితాలో తన వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు.





# టీమిండియాపై బీసీసీఐ సీరియస్..

ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా మూడు టీ20 మ్యాచ్‌ల్లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు కోచింగ్ స్టాఫ్‌పై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. టీ20 సిరీస్‌లో జట్టు కనబరిచిన నిరాశాజనక ప్రదర్శనపై బీసీసీఐ కోచింగ్ స్టాఫ్, ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా సమీక్షించనుంది. నిజానికి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కాంట్రాక్ట్ 2027 వరకు ఉన్నప్పటికీ, జట్టు ఇటీవలి పేలవమైన ఆటతీరుతో ఆయన పదవికే ముప్పు పొంచి ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాక్-టు-బ్యాక్ రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. మొదట ఐర్లాండ్ చేతిలో 2-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ 3-0తో వెనుకబడి సిరీస్‌ను చేజార్చుకుంది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు జరగ్గా.. అందులో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనలో మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్లే బీసీసీఐ ఈ సమీక్షకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను జట్టు నుండి తప్పించడంపై మేనేజ్‌మెంట్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టీ20 తర్వాత శాంసన్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మరోవైపు ఇషాన్ కిషన్, తిలక్ వర్మల ఫామ్ కూడా టీమిండియాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐర్లాండ్ సిరీస్‌తో కలుపుకొని ఈ మొత్తం పర్యటనలో తిలక్ వర్మ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే, వరుసగా ఫెయిల్ అవుతున్నప్పటికీ కేవలం వైస్ కెప్టెన్ (ఉప-కెప్టెన్) అనే ఒకే ఒక్క కారణంతోనే తిలక్ వర్మను జట్టు నుండి తప్పించడం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేయర్‌గా ఉన్న ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లండ్‌లోని పిచ్‌ల స్వింగ్, బౌన్స్‌ను తట్టుకోలేక పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

# ఆఖరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు

## రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్

ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సిరీస్ కోల్పోయిన టీమిండియా నామమాత్రపు ఆఖరి టీ20కి సిద్ధమైంది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కూడా గెలిచి అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. నాలుగో టీ20 విజయానంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇదే విషయాన్ని తెలియజేశాడు. టీ20ల్లో అగ్రస్థానాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు. దాంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్‌తో వరుస పరాజయాలను మూటగట్టుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. సంజూ శాంసన్ స్థానంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడి తీవ్రంగా నిరాశపర్చిన వైభవ్‌ను పక్కనపెట్టవచ్చు. లేదంటే అతన్ని కొనసాగించి ఇషాన్ కిషన్‌పై వేటు వేసి సంజూ శాంసన్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించవచ్చు. ఏది ఏమైనా సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. అవసరమైతే అభిషేక్ శర్మకే రెస్ట్ ఇవ్వవచ్చు. ఇషాన్ కిషన్ కూడా ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. ఐర్లాండ్‌తో రెండు టీ20ల్లో 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుసగా 0, 49, 13,



4 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపర్చాడు. రెండో టీ20లో 49 పరుగులు చేసినా స్లోగా బ్యాటింగ్ చేసి విమర్శలపాలయ్యాడు. శివమ్ దూబే కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. అతన్ని తప్పించాలనుకుంటే యువ ఆల్‌రౌండన్ సూర్యాన్ష్ షెడ్జే తుది జట్టులోకి వస్తాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ కూడా దారుణంగా విఫలమయ్యాడు. టాపార్డర్‌ను కొనసాగించాలనుకుంటే సంజూ శాంసన్ కోసం తిలక్‌పై వేటు వేయవచ్చు. లేదంటే శివమ్ దూబేను కొనసాగించి సూర్యాన్ష్ కోసం తిలక్‌ను తప్పించవచ్చు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తిలక్ వర్మ వరుసగా 13, 24, 3, 11 పరుగులే చేశాడు. ఇప్పటికే అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగనుండగా.. వరుణ్ చక్రవర్తీ గాయం నుంచి కోలుకుంటే బరిలోకి దిగుతాడు. లేదంటే వాషింగ్టన్ సుందర్ జట్టులో కొనసాగుతాడు. పేస్ బౌలర్లుగా ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా కోలుకుంటే ప్రసిధ్ కృష్ణపై వేటు పడనుంది. ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20కి భారత తుది జట్టు(అంచనా)వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్/ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ/సూర్యాన్ష్ షెడ్జే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్/వరుణ్ చక్రవర్తీ, హర్షిత్ రాణా/ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్.

# బిగ్‌బాష్ లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న చెన్నై నగరం



ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్న బిగ్ బాష్ లీగ్ (2026-27 సీజన్) ప్రారంభ మ్యాచ్‌కు భారతదేశంలోని చెన్నై నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. తద్వారా భారత్‌లో ఒక మ్యాచ్‌ను నిర్వహించబోతున్న తొలి విదేశీ క్రికెట్ లీగ్‌గా బిగ్ బాష్ లీగ్ రికార్డు నెలకొల్పనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం ఈ చరిత్రాత్మక ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. డిసెంబర్ 12న చెన్నైలోని ఐకానిక్ 'ఎమ్ఏ చిదంబరం స్టేడియం' (చేపాక్) లో జరిగే ఈ ఓపెనింగ్ మ్యాచ్‌లో మెల్బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్లు తలపడనున్నాయి. డిసెంబర్ నెలలో భారతదేశం అంతటా జరగనున్న వారం రోజుల పాటు సాగే ఆస్ట్రేలియా సాంస్కృతిక, వ్యాపార, క్రీడా ఉత్సవం 'జీ డే నమస్తే'లో ఈ బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య క్రీడలు, సాంకేతికత, పెట్టుబడులను పెంపొందించేందుకు కుదిరిన 'సహకార రోడ్‌మ్యాప్' లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. "భారతదేశం అంతటా, ముఖ్యంగా చెన్నైలో అద్భుతమైన క్రికెట్ ప్రేమికులు ఉన్నారు. చేపాక్ స్టేడియంలో మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని మేము ఆశిస్తున్నాము" అని బిగ్ బాష్ లీగ్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డోబ్సన్ సంతోషం వ్యక్తం చేశారు.

# వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది

## • సూర్యవంశీ వైఫల్యంపై ధోనీ సంచలన వ్యాఖ్యలు

భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత సంచలన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారే. ఒకరు ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తే, మరొకరు 15 ఏళ్ల ప్రాయంలోనే ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్ వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న వేళ, అతని ఆటతీరుపై ధోనీ తొలిసారి స్పందించారు.రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఇంగ్లాండ్ పర్యటన పెద్దగా కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్, ఇక్కడి పిచ్‌లపై పరుగులు సాధించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం 14 సగటుతో 42 పరుగులు మాత్రమే చేయగలిగాడు. శ్రీలంకలో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో 200 పైగా స్ట్రైక్ రేట్‌తో, కేవలం 29 బంతుల్లో 94 పరుగులు చేసి రికార్డులు సృష్టించిన ఈ యువ ఆటగాడి ఫామ్ ఒక్కసారిగా పడిపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.క్రికెట్ ప్రపంచంలో వైభవ్ ప్రదర్శనపై చర్చ జరుగుతున్న వేళ, ధోనీ పుట్టినరోజు సందర్భంగా క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్ ఆయనను కలిశారు. ఒకే రాష్ట్రానికి చెందిన వైభవ్‌ను ఎప్పుడైనా కలిశారా అని ప్రశ్నించగా ధోనీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. తామిద్దరం అధికారికంగా ఎప్పుడూ కలుసుకోలేదని, కానీ ఒకసారి అనుకోకుండా ఒకరినొకరు దాటుకుంటూ వెళ్లామని, మాట్లాడుకునే అవకాశం రాలేదని ధోనీ స్పష్టం చేశారు. అయితే వైభవ్ ఆటపై స్పందిస్తూ.. "వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది. ప్రపంచమంతా అతని ఆటను గమనిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించగల అద్భుతమైన నైపుణ్యం ఆ కుర్రాడిలో ఉంది" అంటూ ధోనీ కొనియాడారు. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న యువ ఆటగాడికి ధోనీ ఇచ్చిన ఈ మద్దతు పెద్ద ఊరటనిస్తుందనడంలో సందేహం లేదు.భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపై అలవోకగా సిక్సర్లు బాదిన వైభవ్‌కు ఇంగ్లాండ్ పిచ్‌లపై ఉన్న అదనపు బౌన్స్ పెద్ద శాపంగా మారింది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ల వేగాన్ని, పిచ్ నుంచి ఊహించని విధంగా వస్తున్న బౌన్స్‌ను ఎదుర్కోవడంలో వైభవ్ పొరపాట్లు చేస్తున్నాడు. షార్ట్ పిచ్ బంతులను సరిగ్గా అంచనా వేయలేక చెత్త షాట్లకు యత్నిస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు. అయితే ఈ ఇబ్బంది కేవలం వైభవ్‌కు మాత్రమే కాదు, భారత సీనియర్ బ్యాటర్లను



సైతం ఇంగ్లాండ్ బౌలర్లు ముప్పతిప్పలు పెడుతున్నారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల్లో ఘోరంగా విఫలమయ్యాడు.ఈ సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ మాత్రమే నాలుగు మ్యాచ్‌ల్లో 190 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అభిషేక్ శర్మ వేగంగా ఆడుతున్నప్పటికీ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోతున్నాడు. ఇషాన్ కిషన్ 4 మ్యాచ్‌ల్లో కేవలం 16.5 సగటుతో 66 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇప్పటికే భారత జట్టు సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, జులై 11న సౌతాంప్టన్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ వైభవ్‌కు మరో అవకాశం ఇవ్వాలని భావిస్తోంది.

# ఫ్రాన్స్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు

## • 2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించిన ఫ్రాన్స్

ఫిఫా వరల్డ్ కప్-2026 సీజన్‌లో ఫ్రాన్స్ జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన నాకౌట్ పోరులో2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించింది. ఈ గెలుపుతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడోసారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడును ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. ఈ క్రమంలో గోల్ చేయడానికి 30వ నిమిషంలో ఫ్రాన్స్ ఆశించిన అవకాశం లభించింది. స్టార్ ప్లేయర్ ఎంబాపె మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లగా, మొరాకో డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి అతడిని కిందపడేశాడు. దీనితో రెఫరీ ఫ్రాన్స్‌కు పెనాల్టీని ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో ఎంబాపె కొట్టిన బంతిని చాలా సులువుగా పట్టుకుని ఫ్రాన్స్ సంబరాలను అడ్డుకున్నాడు. ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు 0-0తో సమంగా



నిలిచాయి. సెకండాఫ్‌లో మొరాకో జట్టు వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. మ్యాచ్ 60వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు ఎంబాపె, బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. గోల్‌కీపర్ బోనో ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలే మ్యాచ్ మైలురాయిని మార్చేశాడు. దూయే అందించిన పాస్‌ను అందుకున్న డెంబెలే బంతిని నెట్ బాట పట్టించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. రెండు గోల్స్ వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. కానీ, ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డింది. చివరి నిమిషాల్లో ఫ్రాన్స్ తరఫున సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాతెటా,బార్కోలా జోడి మూడో గోల్ కోసం గట్టి ప్రయత్నం చేసింది. కానీ, అది సాధ్యం కాలేదు. దీంతో 2-0తో ఫ్రాన్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చేసిన గోల్‌తో కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున అతను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 64 గోల్స్ చేయడమే చేశాడు. అలాగే, 36 గోల్స్ అసిస్ట్‌లు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని అందుకున్నాడు. 2018, 2022, 2026 ఎడిషన్లన్నింటిలో కలిపి ఎంబాపె ప్రపంచకప్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 20కి పెంచుకున్నాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు.

# స్మృతి మంధాన 'ట్రిపుల్ సెంచరీ'!



టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ ద్వారా 29 ఏళ్ల స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 12వ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది.ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ రికార్డ్ గురించి మాట్లాడుతూ.. స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. గత రాత్రే తనకు ఈ రికార్డ్ గురించి తెలిసిందని వెల్లడించింది. లార్డ్స్ వేదికగా 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన విషయాన్ని, ఆ కఠిన టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని గుర్తు చేసుకుంది.'గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. ఓ ప్లేయర్‌గా ప్రతీ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనే విషయాన్ని లెక్కించుకోలేం. లార్డ్స్ వేదికగా ఆడిన 2017 ప్రపంచకప్ ఫైనల్ నాకు ఇంకా గుర్తుంది. ఆ ప్రపంచకప్‌లో నేను సరిగ్గా ఆడలేదు. నాకు మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం లభిస్తుందా? అని అప్పుడు అనిపించింది. అలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని ఇప్పుడు లార్డ్స్ మైదానంలో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప విషయం మరొకటి లేదు.లార్డ్స్ వేదికగానే టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే అవకాశం మాకులభించింది. కానీ ఆ అవకాశాన్ని మేం సద్వినియోగం చేసుకోలేకపోయాం. కానీ ఇది క్రికెట్. ముందుకు సాగాల్సిందే.

# కొత్త కథనంతో వచ్చిన లెనిన్

## అఖిల్ నటనా తీరు అద్భుతం





టైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మానాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ(ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్(ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్పడింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణస్నేహితుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్థం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్యా, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గతమవుతాయి. ఈర్ష్యా, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాథగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడతాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ సబ్జెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తులు మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్థం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్థం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు.ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు. అమాయకత్వం, మంచి తనం, మూర్ఖత్వం కలగలిసిన ఈ పాత్రలో అఖిల్ జీవించాడనే చెప్పాలి. అతనిలోని పరిపూర్ణమైన నటుడ్ని 'లెనిన్'లో చూడొచ్చు. ముఖ్యంగా ద్వితీయార్ధంలో అఖిల్ అద్భుతంగా నటించాడు. అతని కెరీర్‌లో బెస్ట్ పెర్‌ఫార్మెన్స్‌గా 'లెనిన్'ని చెప్పొచ్చు. ఇక భాగ్యశ్రీబోర్సే తనదైన అందచందాలతోపాటు చక్కటి అభినయంతో కూడా ఆకట్టుకున్నది. ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వసంత్‌గా నటించిన ప్రమోద్ పంజు గురించి. తనది ఇందులో మేకవన్నె పులి లాంటిపాత్ర. మంచివాడిగా కనిపిస్తూ ఉన్నట్టుండి దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ అయ్యే పాత్ర అది. ఆ పాత్రలో తన నిజంగా అదరహో అనిపించాడు. ఈ సినిమాతో అతనికి మంచి పేరు రావడం ఖాయం. ఇక శివాజీ, ఈశ్వరీరావు, రాంకీ.. ఇలా అంతా పరిధిమేర పాత్రలకు న్యాయంచేశారు.

# షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

## యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷–లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.



# కాజల్ మ్యాజిక్.. సింపుల్ లుక్‌కే సూపర్



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ గ్లామర్ పరంగానే కాకుండా, నటిగానూ సెకండ్ ఇన్నింగ్స్‌లో దూసుకుపోతోంది. తాజాగా ఈ బ్యూటీ ఐవరీ వైట్ కలర్ స్మాక్డ్ గౌనులో దిగిన క్లాసిక్ ఫోటోషూట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఎంతో సింపుల్‌గా, అంతే ఈ లుక్‌లో కాజల్ అగర్వాల్ చాలా గ్రేస్‌ఫుల్‌గా కనిపించింది. తన స్మైల్‌తో మరింత ఆకట్టుకుంది. తల్లి అయిన తర్వాత సినిమాలు ఎంపిక చేసుకునే విషయంలో మరింత బాధ్యతగా ఉంటున్నానని ఆమె తాజాగా చెప్పింది.ఆ విశేషాలు చూద్దాం..

దేవకన్యలా మెరిసిన చందమామ: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'ప్లీట్స్ బై అరుణి' డిజైన్ చేసిన యాంకెల్ లెంత్ వైట్ డ్రెస్‌లో కాజల్ అగర్వాల్ ఎంతో అందంగా కనిపించింది. సెలబ్రిటీ స్టైలిస్ట్ అర్చన మెహతా ఈ లుక్‌ను చాలా రాయల్‌గా ప్లాన్ చేశారు. ఇక ఒక చేతిని తల వెనుకకు పెట్టుకుని, పెదవులపై చిన్న నవ్వుతో కాజల్ ఇచ్చిన పోజులు వింటేజ్ క్లాస్ లుక్‌ను గుర్తుచేస్తున్నాయి. మినిమల్ మేకప్, సింపుల్ ఇయర్ రింగ్స్ ఆమె అందాన్ని మరింత పెంచాయి.

'ది ఇండియా స్టోరీ'తో కిచెన్‌నే మార్చేసింది: జూలై 24న రిలీజ్ కాబోతున్న 'ది ఇండియా స్టోరీ' సినిమాలో కాజల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో నటించింది. కల్తీ ఆహారం, పెస్టిసైడ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా కోసం చేసిన రీసెర్చ్ తనను షాక్‌కు గురిచేసిందని కాజల్ చెప్పింది. ఇక ఈ సినిమా కథ విన్నాక, తన కొడుకు ఆరోగ్యం కోసం తన సొంత వంటగదిలోని వస్తువులనే మార్చేశానని, మంచి కంటెంట్ ఉన్నందుకే ఈ సినిమా చేశానని వెల్లడించింది.కాజల్ తన కొడుకు నీల్ గురించి చెప్తూ ఆసక్తికరమైన విషయాలు పంచుకుంది. తన కొడుక్కి రామాయణం అంటే పిచ్చని, వాడికి రావణుడంటే ఇష్టమని, అందుకే తను మండోదరి పాత్ర చేస్తున్నట్లు చెప్పగానే వాడు ఎంతో ఖుషీ అయ్యాడని మురిసిపోయింది. ఇక థియేటర్లలో తన కొడుకు చూడబోయే మొదటి సినిమా ఇదేనని కాజల్ ఎమోషనల్ అయ్యింది.మగధీర, డార్లింగ్, లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని ఏలిన కాజల్.. పెళ్లయ్యాక కూడా తన క్రేజ్ తగ్గలేదని నిరూపిస్తోంది. కేవలం కమర్షియల్ హంగుల కోసమే కాకుండా, తన కొడుకు గర్వపడేలా కంటెంట్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటానని స్పష్టం చేసింది

# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'

## రిలీజ్ డేట్ వచ్చేసింది!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా, దర్శకుడు మేర్లపాక గాంధీ రూపొందిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని 2026 ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు వరుణ్ తేజ్ తన ఎక్స్ ఖాతాలో కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ, "2026.. ఆగస్ట్ 7... ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ" అని పేర్కొన్నారు.భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా... భారత్, కొరియా నేపథ్యంలో సాగే కథతో విభిన్నమైన హారర్ కామెడీగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ మునుపెన్నడూ చూడని వినూత్నమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే మార్చి నెలలో కొరియాలో వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్యలపై కీలక సన్నివేశాలు, పాటలను చిత్రీకరించి చివరి షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఏప్రిల్‌లో విడుదలైన 'కమ్సహమ్నిదా' పాటకు మంచి స్పందన లభించింది.వరుణ్ తేజ్ పుట్టినరోజున విడుదలైన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. గ్లింప్స్ ప్రకారం.. కనకరాజు అనే వ్యక్తి కోసం కొరియన్ పోలీసులు ఓ ఇండియన్ ఫొటోగ్రాఫర్‌ను చిత్రహింసలకు గురిచేస్తారు. ఇంతలో, ఓ పౌర్ణమి రాత్రి తన దేహంపై ఆత్మ ఆవహించిన కనకరాజు (వరుణ్ తేజ్) పోలీస్ స్టేషన్‌లోకి ప్రవేశించి, సమురాయ్ కత్తితో పోలీసులను అంతం చేస్తాడు. ఈ ఘటన చూసిన ఫొటోగ్రాఫర్, "ఈ కనకరాజు మన కనకరాజు కాదు" అనడంతో కథపై ఉత్కంఠ పెరిగింది.ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీ, సత్య జి ఎడిటింగ్ బాధ్యతలు

# రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం




టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందించడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు.ఈ చిత్రంలో రోషన్ కనకాల సరసన గహాజీ కథానాయికగా నటిస్తోంది. ఇక అత్యంత వైభవంగా జరిగిన ఈ ముహూర్తు వేడుకకు టాలీవుడ్ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలియజేశారు. యువ హీరో నిఖిల్ సిద్దార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, టాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచారు, త్వరలోనే టైటిల్ మరియు పూర్తి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అన్ని హంగులు అద్దుకుని త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

# శ్రీ శ్రీ.. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే కొత్త చిత్రానికి టైటిల్ ఫిక్స్

యూత్ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో దుల్కర్ సల్మాన్, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే జంటగా నటిస్తున్న కొత్త సినిమాకు టైటిల్ ఖరారైంది. ఇప్పటివరకు ణు41గా పిలుస్తున్న ఈ చిత్రానికి "శ్రీ శ్రీ" అనే పేరును ఖరారు చేస్తూ చిత్రబృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కాలేజీ నేపథ్యంలో రూపొందించిన ఈ ఫస్ట్ లుక్‌లో దుల్కర్, పూజా హెగ్డే ఎంతో తాజాగా, రొమాంటిక్‌గా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. "ప్రేమ మళ్లీ చిగురిస్తుంది" (ూశీజవ ఔఱశ్రీశ్రీ ూజుఖతీఎ ూఘస్త్రుఱఅ) అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జోడించడంతో, ఇది ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథా చిత్రంగా ఉండబోతోందని స్పష్టమవుతోంది.రవి నేలకూడిటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై 10వ చిత్రంగా దీన్ని నిర్మిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే తొలిసారి జతకడుతున్న ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి, జగపతి బాబు, రమ్యకృష్ణ వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సినిమా షూటింగ్ స్టిల్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించగా, ఇప్పుడు విడుదలైన టైటిల్, ఫస్ట్ లుక్ అంచనాలను మరింత పెంచాయి.

